www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 21 ఫిబ్రవరి 2023

5

చిత్తూరు



పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు పట్టభద్రుల నియోజకవర్గానికి ఎమ్మెల్సీ అభ్యర్థిగా బాపట్ల జిల్లా, చీరాల మండలం, రామకృష్ణ పురానికి చెందిన నీలమ్ శామ్యూల్ మోసెస్ సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్లో నామినేషన్ దాఖలు చేశారు.

- స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న నీలం శామ్యూల్ మోసెస్



వాహన డ్రైవర్లు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ సీట్లో కూర్చున్న డ్రైవర్లు ఎంతో జాగ్రత్తతో మెలగాలని సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్ అన్నారు. సోమవారం స్థానిక రోడ్డు రవాణా సంస్థ ఉప కమిషనర్ కార్యాలయంలో డ్రైవర్లకు అవగాహన సమావేశం జరిగింది. ఈసమావేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కరుణ కుమార్ మాట్లాడుతూ డ్రైవర్లు క్రమశిక్షణతో ఉంటూ చెడు అలవాట్ల కు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ప్యాసింజర్ ఆటోలు, బస్సులు లారీలు నడిపే డ్రైవర్లు తమ వాహనంలో ప్రయాణిస్తున్న వారి జీవితాలు డ్రైవర్‌చేతిలో ఉన్నాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. ముందుగా రవాణా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆన్లైన్లో విధానంలో డ్రైవింగ్ లైసెన్సుల జారీ, ఎల్‌ఎల్‌ఆర్, వాహన రిజిస్ట్రేషన్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీవో కార్యాలయం లోని నూతన డ్రైవింగ్ పరిశీలించారు. గతంలో లా కాకుండా నేడు డ్రైవింగ్ లైసెన్స్ జారీ, రిజిస్ట్రేషన్లు పూర్తిగా ఆన్లైన్ పద్ధతిలో జారీ చేయడం వల్ల రవాణా శాఖలో అన్ని సేవలు పారదర్శకంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిటిసి బస్సు రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వన్‌మ్యాన్ కమిషన్ సమావేశం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వన్‌మ్యాన్ కమిషన్ ఛైర్మన్ శామ్యూల్ ఆనంద కుమార్ మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో సాయంత్రం 4 నుండీ 7 గంటల వరకు సమావేశం కానున్నారని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ సోమవాంర ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం బెంట ఒరియా, బోయ, వాల్మీకులకు చెందిన ప్రజలు, నాయకులు, ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధుల నుంచి వినతిపత్రాలు స్వీకరించనున్నట్లు తెలిపారు.

గృహప్రవేశాలు ఉగాదికి పూర్తయ్యేనా..!

పనులు పూర్తి చేయడానికి అధికారుల కసరత్తు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఇళ్లు లేని పేదలందరికీ ఇండ్లు నిర్మించేలా రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జగనన్న గృహనిర్మాణ పథకాన్ని అమలు చేస్తోంది. జిల్లా గృహ నిర్మాణశాఖ, మున్సిపాలిటీ, సచివాలయ సిబ్బంది వరకూ ఇదేపనిలో ఉంటున్నారు. వీలైంత మేరకు ఉగాది నాటికి జగన్నన కాలనీల్లో నిర్మాణంలో ఉన్న గృహాలను ఎక్కువ శాతం పూర్తిచేయాలనే టార్గెట్‌లో అధికారులు కసరత్తు చేస్తున్నారు. వారానికో రోజు జిల్లా కలెక్టర్ గృహనిర్మాణశాఖ అధికార్లతో సమీక్షలు నిర్వహిస్తూ గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశిస్తూ క్షేత్రస్థాయిలో ఆ మేరకు ఇండ్ల నిర్మాణాలు జరగడం లేదని గృహనిర్మాశాఖ అధికారులు చెబుతున్నారు. గృహనిర్మాణాల కోసం ప్రభుత్వం అందించే నగదు పునాదులు, గోడల నిర్మాణానికి కూడా సరిపోవడం లేదంటూ లబ్దిదార్లు నిర్మాణాలకు ఉపక్రమించడం లేదని చెబుతున్నారు.

అధికారుల ఒత్తిడితో ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించినా మధ్యలోనే ఆపేస్తున్నారని ప్రభుత్వం అందిస్తున్న డబ్బులు ఏమాత్రం సరిపోకపోవడమే ఇందుకు కారణమంటున్నారు. మరోవైపు సిమెంట్‌కు, ఇటుకలు, ఐర న్ ధరలు పెరడం మరో కారణంగా తెలుస్తోంది. ఈపరిస్థితుల్లో ఏప్రిల్ 14 ఉగాది నాటికి ఎన్ని గృహాలు పూర్తిస్థాయిలో గృహప్రవేశాలకు సిద్ధం అవుతాయనే విషయం ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇంటి నిర్మాణం పూర్తిగా కాంట్రాక్టర్‌కు ఇచ్చేదామంటే నాణ్యత ఎలా ఉంటుందో అనే భయంతో ఎక్కువ మంది లబ్ధిదార్లు తామే నిర్మించుకుందానే భావనతో ఉంటున్నారు. ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించేందుకు ప్రభుత్వం అంధించే నగదు రూ.1,80,000లు ఏమాత్రం సరిపోకపోవడంతో జిల్లాలోని అనేక లేఅవుట్లో నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదార్ల సంఖ్య అధికంగా ఉంటోంది. స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలకు వడ్డీ లేకుండా రూ.50,000 వరకు రుణం ఇవ్వాలని ప్రభుత్వం, జిల్లా అధికారులు ఆదేశిస్తున్నా అనేక స్వయం సహాయ సంఘాల్లో ఇది అమలు కావడం లేదు. గృహం మంజురైన మహిళలకు వడ్డీ లేకుండా రుణం ఇచ్చేందుకు మిగిలిన సభ్యులు అంగీకరించకపోవడం కారణంగా తెలుస్తోంది.



అసంపూర్ణంగా జగనన్న కాలనీలో నిర్మాణాలు

ఉగాదికి పూర్తయ్యేనా...

చిత్తూరు జిల్లాలో జగన్న గృహనిర్మాణ పథకం లో ఉమ్మడి జిల్లాకు 1,62,473 గృహాలను ప్రభుత్వం మంజురు చేసింది. ఇందులో చిత్తూరుజిల్లా 72,272, తిరుపతి జిల్లా 1,62,473, అన్నమయ్యజిల్లా 35,742 ఉన్నాయి. చిత్తూరు గృహనిర్మాణాల్లో చిత్తూరుజిల్లా ప్రగతి మొదటిస్థానంలో ఉన్నట్లు గృహనిర్మాణశాఖ అధికారులు లెక్కలు చూపుతున్నారు. ఉగాది నాటికి కనీసం 40వేలకు పైగా గృహనిర్మాణాలను పూర్తిచేసి సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో కసరత్తు చేస్తోంది. ప్రస్తుతానికి జిల్లాలో 22,229 గృహాలు గృహప్రవేశాలకు సిద్ధంగా ఉన్నాయి. బిఎల్ దశలో 17,700, ఆర్‌సి 9,556, ఆర్‌ఎల్ స్థాయిలో 7,800 గృహాలున్నాయి.

మౌలిక వసతులు అంతంత మాత్రమే..

జగన్నన కాలనీ పేరిట రాష్ట్రప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు ఇచ్చిన స్థలాలు ఊరికి దూరంగా కొండలు గుట్టలు ఉన్న చోట ఇవ్వడంతో అనేకమంది లబ్దిదార్లు నిర్మాణాలకు పూనుకోవడం లేదు. డ్రైనేజీ, విద్యుత్, నిర్మాణాలకు నీరువంటి మౌలిక వసతుల కల్పిన అంతంత మాత్రం కావడంతో ఆసక్తి చూపడం లేదని విమర్శలున్నాయి. వాలంటరీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలనే ఒత్తిడి చేస్తు న్నా లబ్దిదార్లు ఆసక్తి చూపడం లేదు. ప్రభుత్వం గృహనిర్మా ణాలకు ఇచ్చే నగదు మూడు లక్షలకు పెంచడంతో పాటు జగన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని లబ్దిదార్లు కోరుతున్నారు.

ఇల్లు వచ్చిందని సంబర పడ్డాం

- కరిష్మ, రామ్‌నగర్ కాలనీ

జగన్ ప్రభుత్వం ఇల్లిచ్చిందని సంబరపడ్డాం. స్థలం ఎక్కడని చూస్తే చిత్తూరు నగరానికి 7 కిలోమీటర్లకు అవత మూడో గేటు వద్ద ఇచ్చారు. అది కొండలు గుటు ్టలే.రామ్‌నగర్ కాలనీలో నెలకు రూ.5వేల బాడుగ ఇంట్లో ఉంటున్నాం. ముగ్గురు ఆడపిల్లలు పాఠశాల చదువులు చ దువుతున్నారు. ఇంటినిర్మాణం కోసం రూ.1,80,000 సరి పోదు. నా భర్త లారీ డ్రైవర్ అంత దూరంలో ఇంటిస్థలం ఇచ్చినా నిర్మాణం చేపట్టలేదు.

ఎంబీఏ ఫలితాల్లో 95 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: స్థానిక విజయం బిజినెస్ స్కూల్, శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ 2022 అక్టోబర్ నెలలో నిర్వహించిన ఎంబీఏ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ ఫలితాలలో 95శాతం ఉత్తీర్ణత సాధించారని విజయం విద్యాసంస్థల అధినేత డాక్టర్ తేజోమూర్తి తెలిపారు. 110మంది విద్యార్థులలో 103 మంది విద్యార్థులు అన్ని సబ్జక్ట్లలో పాస్- అవ్వగా వారిలో 49 డిస్టింక్షన్, మిగిలిన వారందరు ప్రథమ శ్రేణిలో పాస్ అయ్యారని తెలిపారు. ఈసందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ శైలజామూర్తి మాట్లాడుతూ తమ విద్యార్థులు ఇటు అకాడమిక్ పరంగా, మానేజ్మెంట్ ఈవెంట్స్‌లలో కూడా అత్యుత్తమప్రతిభ కనబరుస్తూ విజయం విద్యాసంస్థల పేరు నిలబెడుతున్నారని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిలో రాయపాటి సాయినిఖిత (7.60), టిజి నిఖిత (7.60), ఎస్.రోజా (7.58) వి.లావణ్య (7.57), ఎం.అయేషా సిద్ధికా (7.51) ఉత్తమ గ్రేడ్ పాయింట్స్ సాధించారు. ఈసందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మురళికష్ణ, ఎంబిఏ విభాగ అధిపతి డాక్టర్ శేషగిరిరావు, కవిత, డాక్టర్ జయంత్ అభినందించారు.






ప్రజాసమస్యలకు పరిష్కార వేదికగా 'స్పందన'



అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందన ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయరాదని సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఆదేశించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదార్లు నేరుగా ఎస్‌పి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పి.జగదీష్, కలిసి తమ సమస్యలను విన్న వించుకున్నారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ త్వరిత గతిన విచారణ జరిపి ఫిర్యాదు దారులకి న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 14 ఫిర్యాదులు అందాయి. చీటింగ్ - 2, కట్నం కోసం వేధింపులు -2, భర్త వేధింపులు - 2, వేధింపులు - 5, ఆస్తి తగాదాలు - 3 ఉన్నాయి.

స్పందన కార్యక్రమంలో 9 వినతులు



స్పందనలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న నగర కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంలో 9 వినతులు అందినట్లు నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ తెలిపారు. స్పందన కార్యక్రమంలో భాగంగా కమిషనర్ నగర ప్రజలు నుంచి వినతులు స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో అందిన వినతులను సకాలంలో క్షేత్రస్థాయిలో విచారణ చేసి పరిష్కరించాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ -2 టౌన్ ప్లానింగ్-4, రెవెన్యూ-2, ప్రజారోగ్య విభాగం-1 చొప్పున వినతులు అందాయి. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ ధనలక్ష్మీ, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జూనోసెస్ నియంత్రణ కోసం

నేషనల్ వన్ హెల్త్ ప్రోగ్రామ్

స్విమ్స్ డైరెక్టరు డాక్టర్ వెంగమ్మ

ప్రజాశక్తి- తిరుపతి సిటి: జూనోసెస్ నియంత్రణ కోసమే నేషనల్ వన్ హెల్త్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు స్విమ్స్ డైరెక్టరు డాక్టరు బి.వెంగమ్మ తెలిపారు. స్థానిక స్విమ్స్ కమ్యూనిటీహాల్‌లో క్లినికల్ వైరాలజీ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమంలో రాష్ట్రస్థాయి జూనోసెస్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్నిసార్లు జంతువులు హానికరమైన సూక్ష్మక్రిములను తీసుకొస్తాయని, దీని ద్వారా ప్రజలకు అనారోగ్యానికి కారణమయ్యే సూక్ష్మక్రిములను జూనోటిక్ వ్యాధులు, జూనోసెస్ అంటారు. జూనోటిక్ వ్యాధులు వైరస్‌లు, బ్యాక్టీరియా పరాన్నజీవులు, శిలీంద్రాలు వంటి హానికరమైన జర్మ్స్ ద్వారా సంభవిస్తాయన్నారు. ఈ సూక్ష్మక్రిములు మనుషులు, జంతువుల్లో అనేక విధాలుగా అనారోగ్యాలను కలిగిస్తాయని, తేలికపాటి నుండి తీవ్రమైన అనారోగ్యం, మరణం వరకు కూడా జూనోటిక్ వ్యాధి తీసుకెళ్లుతుందన్నారు. జంతువ్యాధుల నియంత్రణలో సాధించిన అద్భుతమైన ఫలితాలు, ముఖ్యమైన జూనోసెస్ నిర్మూలన, నిఘా, పరిశోధనలో వెటర్నరీ సర్వీసెస్ ప్రాముఖపాత్ర వహించడానికి అనుమతించబడ్డాయని తెలిపారు. జూనోసెస్ ఉనికి, పశువైద్యం, వైద్యం ప్రజారోగ్యం, ఇతర ప్రభుత్వ సేవలు, ఇతర సంస్థల మధ్య సమర్థవంతమైన, ప్రభావితమైన ఇంటర్ సెక్టోరల్ సహకారం వల్ల కలిగే ప్రమాదాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జూనోసెస్ నియంత్రణకు కీలకమైనదని తెలిపారు.

జగన్‌తోనే అన్నివర్గాలకు సముచిత స్థానం

డిప్యూటీ సీఎం నారాయణ స్వామి

ప్రజాశక్తి- కార్వేటినగరం: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు నిజమైన రాజకీయ స్వాతంత్ర్యం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమైందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ బడుగు, బలహీన, మైనారిటీలకు ఎమ్మెల్యే స్థానిక ఎన్నికల్లో అన్ని వర్గాల వారికి రాజకీయంలో సముచిత స్థానాన్ని కల్పించిన ఘనత దేశంలోనే ఒక్క జగనన్నకే దక్కుతుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో శెట్టిబలిజ(బీసీ)లకు, బోయలకు (2) వడ్డెర్లకు (2) (ఎస్సీ-బీ. (1) ఎస్సీలకు (1) మత్సకారులకు (1) వన్నెరెడ్డి కులస్తులకు(1), వడబలిజ(1) యాదవులకు (1) అలాగే ఓసిలతో రెడ్డి(1), కమ్మ(1) రాజులు(1) కాపు(1) అన్ని సామాజిక వర్గానికి రాజకీయ సమానత్వలం కల్పించి జగనన్న నవసమాజాన్ని సష్టించారని పేర్కొన్నారు. అదేవిధంగా రాజ్యసభలో ఉన్న నలుగురితో కూడా బీసీ (యాదవులకు) ఇద్దరికి చోటు కల్పించారని గుర్తు చేశారు. 14 సంవత్సరాలు అధికారంలో ఉంటూ వచ్చిన చంద్రబాబు ఎంతమంది బీసీలకు పదవులు ఇచ్చారో చెప్పాలను సూటిగా ప్రశ్నించారు. బీసీలను అణగ దొక్కడమే, లక్ష్యంగా పెట్టుకున్న చంద్రబాబుకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పాలని మంత్రి పిలుపునిచ్చారు. కులపిచ్చితో కులాల మధ్య చిచ్చులుపెట్టి వేరు చేయడమే చంద్రబాబు లక్ష్యమని, అన్నదమ్ములుగా కలసి ఉన్న ఎస్సీలను తన ఓటు బ్యాంకు కోసం రెండుగా చీల్చి చిచ్చుపెట్టిన ఘనత కూడా చంద్రబాబుదేనని అన్నారు. తన సొంత సామాజిక వర్గం కూడా వ్యతిరేకిస్తూ మాట్లాడితే వారిని కూడా దూషించేందుకు వెనుకాడడం లేదన్నారు. తమ జిల్లాలో జగన్మోహన్రెడ్డి కులాలను బట్టి ఓట్లు అడగలేదని, రాజకీయ సమానత్వం కల్పించేందుకు కషి చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తాదని టీడీపీ సైకోలు ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ కనీసం గ్రామాల్లో అభివద్ధి పనుల కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేస్తున్నారని అన్నారు. ప్రజలు చూస్తున్నారని ఇది టీడీడీ పతనానికి నాంది అని హెచ్చరించారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

బ్యాలెట్ బాక్సులు, కౌంటింగ్ కేంద్రాలు సిద్ధం

బ్యాలెట్ పేపర్ల ముద్రణకు ప్రత్యేకఅధికారి నియామకం: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇప్పటివరకు వచ్చిన క్లెయిమ్స్, అభ్యంతరాలను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్‌కుమార్ మీనా ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ చిత్తూరు జిల్లాకు సంబంధించి ఎన్నికల పరిశీలకులుగా కోన శశిధర్‌ను నియమించడం జరిగిందనన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఎంఎల్‌సి ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓట్ల లెక్కింపు కేంద్రాలకు సంబంధించి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ప్రత్యేక బందాలు ఏర్పాటు చేశామని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశించిన మేరకు బ్యాలెట్ పేపర్ల ముద్రణకు స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్ హోదా గల అధికారిని నియమించడం జరిగిందని, 31 ఎంసిసి బందాలను, 7 ఎఫ్ఎస్‌టి బందాలను, ఒక అకౌంటింగ్, ఎంసిఎంసి బందం, ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు రిటర్నింగ్ అధికారి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ మరియు స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఈఆర్‌ఓ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ పద్మజ, పార్థసారథి సిబ్బంది పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ముగిసిన టీటీడీ ఉద్యోగుల క్రీడాపోటీలు

మహతిలో వేడుకగా బహుమతుల ప్రదానోత్సవం

ప్రజాశక్తి- తిరుపతి సిటి: టీటీడీ ఉద్యోగుల వార్షిక క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం రాత్రి మహతి కళాక్షేత్రంలో వేడుకగా జరిగింది. సంక్షేమ విభాగం డెప్యూటీ ఈఓ స్నేహలత ముఖ్యఅతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా స్నేహలత మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో ఒత్తిడిని అధిగమించడానికి, శారీరక ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 2 నుండి 19వ తేదీ వరకు ఉద్యోగులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొన్నార న్నారు. క్రీడల్లో విజయం సాధించిన ఉద్యోగులకు ఆమె అభినందనలు తెలియజేశారు. అంతకు ముందు టీటీడీ ఉద్యోగుల పిల్లలకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించి విజేతల కు బహుమతులు ప్రదానం చేశారు. ఉద్యోగులకు మొత్తం 1062 బహుమతులు ఉండగా, 483 మంది ప్రథమ, 481 మంది ద్వితీయ, 98 మంది తతీయ బహుమతులు అందుకున్నారు. వివిధ విభాగాల క్రీడా పోటీల్లో 991 మంది ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. వీరిలో 586 మంది పురుషులు, 324 మంది మహిళా ఉద్యోగులు, 70 మంది సీనియర్ అధికారులు, 11 మంది విశ్రాంత ఉద్యోగులు ఉన్నారు. క్రీడా పోటీల్లో క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు సాధించినందుకు గాను టీటీడీ ఉద్యోగి చీర్ల కిరణ్ కు రూ.60వేల విలువైన క్రికెట్ బ్యాట్‌ను డెప్యూటీ ఈవో స్నేహలత అందజేశారు. అంతకుముందు టీటీడీ వార్షిక క్రీడాపోటీల నివేదికను శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పిజి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఉషారాణి వివరించగా, తెలుగు విభాగాధిపతి డా.క్రిష్ణవేణి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈఈలు జగన్మోహన్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, మల్లిఖార్జున ప్రసాద్, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ, ఎస్వీడబ్ల్యు డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహదేవమ్మ, ఎస్వీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భువనేశ్వరి



బహుమతులు అందుకుంటున్న విజేతలు

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎమ్మెల్యే వెంకటేగౌడ



కార్యక్రమంలో మాట్లాడుతున్న పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ

ప్రజాశక్తి-గంగవరం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి గృహ సారథులను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే వెంకటేగౌడ సోమవారం అవగాహన సమావేశంలో తెలియజేశారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి చెప్పిన వాటికంటే ఎక్కువ పథకాలు ప్రజలకు తీసుకొచ్చి పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని భవిష్యత్తులో మరిన్ని పథకాలు తీసుకువచ్చేందుకు వ్యూహరచన జరుగుతోందని వీటన్నింటినీ గహసారథులు ఇంటింటికి వెళ్లి ఆ కుటుంబంలో లబ్ధి పొందిన పథకాలు గూర్చి వివరించాలన్నారు. భవిష్యత్తులో జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చూడాలన్నారు. అలా చూడాలంటే మనమందరం కలిసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

న్యాయహక్కును హక్కుగా అందించడమే న్యాయం

సీనియర్ సివిల్ జడ్జి : కరుణ కుమార్



సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఐ.కరుణ కుమార్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కుల, మత, వర్గ, ప్రాంతాలకు అతీతంగా సమన్యాయాన్ని అందించడమే సామిజిక న్యాయం అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి ఐ.కరుణ కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం డిఆర్‌డిఏ సమావేశ మందిరంలో సామాజిక న్యాయం అమలుపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ సుప్రీం కోర్టు, హైకోర్టు వారి ఆదేశాల మేరకు నేడు ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని తెలిపారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సమన్యాయాన్ని అందించడమే సామిజిక న్యాయం అని అభివర్ణించారు. మన భారత రాజ్యాంగం అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం అని తెలిపారు. మన రాజ్యాంగంలో సామాజిక న్యాయంపై చాలా చట్టాలను పొందుపరచారని తెలిపారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 32 సామాజిక న్యాయం అంశాలను పొందుపరచారని, దీని ద్వారా ప్రాథమిక హక్కులకు భంగంకలిగినట్లు అయితే నేరుగా సుప్రీంకోర్టులో రిట్‌ను ఫైల్ చేసే అవకాశం కల్పించారని తెలిపారు. ప్రభుత్వ అధికారులుగా మరియు సిబ్బందిగా సామాజిక న్యాయం అందించడంలో భాగస్వాములు కావాలని అప్పుడే ప్రజలకు పారదర్శక, సుపరిపాలనను అందించగలుగుతారని తెలిపారు. సమాచార హక్కుచట్టం కింద అడిగిన సమాచారాన్ని జాప్యం లేకుండా అందించడం కూడా సామాజిక న్యాయంలో భాగమే అని తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఉజ్వల భవిష్యత్తు

కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉజ్వల భవిష్యత్తు ఉందని కేంద్ర మాజీమంత్రి డాక్టర్ చింతామోహన్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడును ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు. రాష్ట్రంలో లిక్కర్, ఎర్రచందనం, ఇసుక, మైన్స్, భూ మాఫియా పాలన సాగిస్తోందని చెప్పారు. వైసీపీని ప్రజలు నమ్మడం లేదని, కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాణత్యాగాల నుంచి వచ్చిన పార్టీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిశ్శబ్ద విప్లవాన్ని సష్టించబోతోంది. కాంగ్రెస్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ యూనిట్ లాంటిదన్నారు. ఎంతోమంది నాయకులు, కార్యకర్తలను తయారు చేసిన చరిత్ర కాంగ్రెస్‌కి ఉన్నదని, ముఖ్యమంత్రి జగన్, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు కూడా కాంగ్రెస్ నుంచి తయారై, నాయకులుగా ఎదిగారన్నారు.

ఆక్రమణలో ప్రభుత్వ సంపద

- పట్టించుకోని అధికారులు
- పంచాయతీకి గండి



ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని గంగ్రాజు పల్లి పంచాయతీ నాలుగు రోడ్ల కూడలి నందు ప్రభుత్వం సంపదను దోచేయడమే కాక ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. వివరాలు.. ఓవర్ బ్రిడ్జి చుట్టు ప్రక్కల ఉన్న ఖాళీ చేయగలను. కొంతమంది ఎలాంటి పర్మిషన్ లేకుండా ఆక్రమించుకొని టెంట్లు వేసి తన సొంత ఆస్తిగా భావించి చిల్లర దుకాణాలు నిర్వహిస్తున్నా స్థానిక పంచాయతీ కార్యదర్శి గాని, రెవెన్యూ అధికారులు కానీ పట్టించుకోలేదని అంటున్నారు. అంతేకాక ప్రయాణికులను, వాహనదారులను ఆ దరిదాపుల్లో ఉండనివ్వకుండా కసురుకుంటూ దాడి చేయడానికి కూడా ప్రయత్నిస్తున్నారని విచారం వ్యక్తం చేస్తున్నారు. చట్ట ప్రకారం స్థానిక పంచాయతీ కార్యదర్శి వద్ద రసీదు పొంది పంచాయతీకి రుసుము చెల్లించి దుకాణాలు నిర్వహించడానికి వీలుంటుంది. అయితే వారి ఇష్టారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ దుకాణాలు పెట్టుకుని సొమ్ము చేసుకొంటున్నారు. ఇలాగే అధికారులు వదిలిపెడితే వారు శాశ్వతంగా గృహ నిర్మాణాలే చేపట్టినా ఆశ్చర్యం లేదని ప్రయాణికులు వాహనదారులు అంటున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసి ఉంటుందని, అయినా వారు పట్టించుకోకపోవడంలో ఆంతర్యమేమని అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఈ దుకాణదారులను అక్కడ నుండి తొలగిస్తే ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ఉంటుందని కోరుచున్నారు.

పది ఫలితాల్లో రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలి



ప్రజాశక్తి-సోమల: చిత్తూరు జిల్లాలో పదవ తరగతి ఫలితాల్లో అన్ని పాఠశాలల కంటే ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రంలోని ఆదర్శంగా నిలవాలని చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు అన్నారు. సోమవారం ఆయన సదుం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను, మండల విద్యా వనరుల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని, అందుకు విద్యార్థులు నిరంతరం చదివి పరీక్షలు రాయాలన్నారు. తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించి తమ పిల్లలను బాగా చదివించాలని కోరారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యపై పూర్తిస్థాయిలో శ్రద్ధ వహించి నాడు నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలను మార్చారని అలాగే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, బ్యాగులు, మధ్యాహ్న భోజనం అందజేస్తుందన్నారు. రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యా వనరుల కేంద్రానికి వెళ్లి రికార్డులను పరిశీలించి పాఠశాలల తనిఖీ చేపట్టాలని మండల విద్యాశాఖ అధికారికి సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీరాములు, మోహన్ రెడ్డి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బందం, మండల విద్యా వనరుల కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాదస్వర కచేరి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని మొగిలి గ్రామంలో వెలిసిన శ్రీ కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి ఆలయంలో సోమవారం మహాశివరాత్రి పురస్కరించుకొని మొగిలి వెంకటగిరి ప్రకాష్ ఆధ్వర్యంలో కర్ణాటక సంగీత నాదస్వర కచేరి కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు ప్రకాష్ మాట్లాడుతూ తిరుపతి తిరుమల దేవస్థానం, కాణిపాక దేవస్థానం, కంచి కామకోటి పీఠ ఆస్థాన విద్వాంసులు నాదస్వరం మురళి, బాలాజీ, డోలు సుధాకర్ బాబు, వినాయక సంగీతంలో ప్రావీణ్యత పొంది సంగీతాన్ని పరిచయం చేస్తున్నారన్నారు. వారికి సంగీతం పట్ల ఉన్న అపారమైన ప్రేమ విద్వాంసులుగా తయారు చేసిందన్నారు. వారు కనబరిచిన ప్రతిభ విలువ కట్టలేనిదన్నారు. ఈ నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు శివ శంకరయ్య, సతీష్, మొగులప్ప, త్యాగరాజు, గిరి రాజు, హేమగిరి, శివ పాల్గొన్నారు.

ఏఐసీసీ, పీసీసీ సభ్యుల ఎన్నిక

ప్రజాశక్తి-నగరి: ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖార్గే, సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి నాయకత్వంలో ఏఐసీసీ సభ్యులుగా నగరి మాజీ మున్సిపల్ చైర్మన్ భానుమూర్తిని మరియు పీసీసీ సభ్యులుగా మాజీ సర్పంచులు నటరాజ ముదలియార్, విజయపురం మండల సుధాకర్ రాజుని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నన్ను ఉన్నత పదవుల్లో నియమించిన మల్లికార్జున ఖార్గేకి, సోనియాగాంధీకి, రాహుల్‌గాంధీకి మరియు రాకేష్ రెడ్డికి కతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ అభివద్ధికి కషి చేస్తామన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కషి చేస్తామన్నారు. సత్రవాడలో స్వీట్స్ పంచి, టపాసులు కాల్చారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్ బాబు, చిరంజీవి రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అల్లా పిచ్చి, డీసీసీ సెక్రటరీలు ఢిల్లీ, దేశయ్య, కార్తీక్, భాస్కరన్, దేశప్పన్, గోపి తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ క్రికెట్ పోటీలకు ఎంపిక




ప్రజాశక్తి-గుడిపల్లి: స్థానిక ద్రావిడ విశ్వవిద్యాలయం క్రికెట్ పురుషుల జట్టు 16 మంది క్రీడాకారులతో సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంటులో పాల్గొననున్నది. ఈ టోర్నమెంట్ కర్ణాటక రాష్ట్రం బెంగళూరు రేవా యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో మార్చి 3వ తేదీ వరకు జరుగుతుందని వర్సిటీ పిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌ఛార్జ్ విభాగాధిపతి ప్రొఫెసర్ జె.వి.సత్యవాణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ తుమ్మల రామకష్ణ, రెక్టార్ ప్రొఫెసర్ టి.అనురాధ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు టోర్నమెంటులో పాల్గొనే వర్సిటీ జట్టు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. చదువుతో పాటు క్రీడలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి వర్సిటీకి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్వైజర్ ఆచార్య ఎస్.కరీముల్లా, ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్ద తనిఖీ



ప్రజాశక్తి-పాలసముద్రం: మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న జగనన్న గోరుముద్ద మెనూ ప్రకారం నాణ్యతగా చేయాలని ఎంపీడీవో ఎస్ విద్యావతి, ఎంఈఓ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. సోమవారం పాలసముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద పథకంలో విద్యార్థులకు వేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎంపీడీవో ఎస్ విద్యావతి మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద పథకంలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం నిబంధన ప్రకారం నాణ్యతగా చేయాలన్నారు. వెజిటేబుల్ రైస్, పులిహోర, తీపి పొంగలి, ఉడికించిన గుడ్లు అందిస్తోంది. సాంబార్‌కు తాజా కూరగాయలు, అయోడిన్ ఉప్పే వాడాలని తెలిపారు. భోజనం చేయకముందు బియ్యాన్ని రెండుసార్లు మంచినీటితో కడిగి ఆ తర్వాతే అన్నం చేయాలని తెలిపారు. ప్రభుత్వం పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారనే మెనూ కూడా మార్చిందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు చేసిన భోజనాన్ని రుచి చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పూర్వాని, ఉపాధ్యాయులు ధనరాజ్ పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం



ప్రజాశక్తి-రొంపిచెర్ల: పాలెం వీధికి చెందిన సిరివేలు పట్టాభి రామయ్య కుటుంబీకుల ఆధ్వర్యంలో కట్టక్రింద శివాలయంలో సోమవారం మధ్యాహ్నం శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఆలయ పూజారి మునిరాజ స్వామి, విజయ కుమార్ స్వామి, అహోబిల శర్మ స్వామివారికి కళ్యాణం నిర్వహించారు. ముందుగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, పాదపూజ, కన్యాదానం, మాంగల్యధారణ చేసి వైభవంగా కళ్యాణం జరిపించారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక భక్తాదులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించి తరించారు.

ప్రతి కుటుంబంతోనూ సన్నిహితంగా మెలగాలి



ప్రజాశక్తి-వి.కోట: మండలంలో నూతనంగా ఎంపికైన గహసారథులు సచివాలయ కన్వీనర్లు ప్రతి కుటుంబంతోనూ సన్నిహితంగా మెలగాలని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన వి.కోటలోని ఏకే కళ్యాణ మండప ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన సమావేశానికి వారు జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులతో కలసి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తెలుగుదేశం పాలనకు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలనకు ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలని సూచించారు. మా నమ్మకం నువ్వే జగనన్నా అనే నినాదాలతో ప్రభుత్వ పాలనను ప్రతి గడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గహ సారథులు వాలంటీర్ల పరిధిలోని ప్రతి కుటుంబాన్ని సందర్శించి ప్రభుత్వపరంగా అమలు జరుగుతున్న సంక్షేమ అభివద్ధి పథకాలను వివరించాలన్నారు. గత తెలుగుదేశం పాలనలో ఏ పనులు చేశారు, ప్రస్తుతం వైసీపీ పాలనలో ఏమి అమలు జరుగుతున్నాయో ముద్రించిన కరపత్రాలను వారికి అందించి వాటి గురించి వివరించాలని సూచించారు. ప్రభుత్వం రాజకీయాలకు పార్టీలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి తెలియజేయాలన్నారు. నాడు నేడు ద్వారా పాఠశాల ఆధునికీకరణ, సచివాలయ నిర్మాణాలు, ఆర్‌బికెల ఏర్పాటు, విలేజ్ క్లినిక్‌లు తదితర వాటిలో ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలను తెలియజేయాలన్నారు. మహిళలు, విద్యార్థులు, యువకులు, రైతులు తదితర అన్ని వర్గాల అభివద్ధికి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ సీఎం జగన్ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజ్, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఎన్ నాగరాజు, వైస్ ఎంపీపీలు లక్ష్మణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టడం తగదు

సిపిఐ జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు



ప్రజాశక్తి-పలమనేరు: ప్రజా సమస్యలపై, ప్రభుత్వం వైఫల్యంపై నిలదీస్తూ పోరాటాలు చేస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులపై కక్షపూరితంగా పోలీసులు కేసు పెట్టడం ప్రభుత్వానికి తగదని సిపిఐ జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు తీవ్రంగా దుయ్యబట్టారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...అన్ని వర్గాల ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా ప్రతినిధులు మొదలుకొని మంత్రులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిలదీస్తూ, ప్రశ్నిస్తూ ఎండకడుతున్న ప్రతిపక్ష పార్టీల నాయకులపై గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్షాల నాయకులను టార్గెట్ చేసి పోలీసులు కేసులు పెట్టడం ప్రభుత్వానికి తగదన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థి, యువజనులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వంలోని చీకటి చట్టాన్ని జి.ఒ.నెంబర్ 1 ని తీసుకువచ్చి ఉద్యమాలను అడ్డుకోవడం సరికాదన్నారు. వెంటనే జి.ఒ నెంబర్ 1ని రద్దు చేయాలని లేని పక్షంలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు చేపట్టే చలో అసెంబ్లీకి సిద్ధమవుతున్నట్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో పలమనేరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, పలమనేరు పట్టణ సిపిఐ కార్యదర్శి మంజునాథ్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం పలమనేరు నియోజకవర్గ కార్యదర్శి గుర్రప్ప, పూతలపట్టు నియోజకవర్గ నాయకులు రామ్మూర్తి పాల్గొన్నారు.

ఏపీయూఎస్ వెదురుకుప్పం మండలశాఖ ఎన్నిక ఏకగ్రీవం




ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండల ఏపీయూఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎన్ అశోక్, ఎస్ రమేష్ ఎన్నికైనట్టు ఆ శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి దొరస్వామి మీడియాకు తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పచ్చికాపల్లంలో జిల్లా క్రీడా కన్వీనర్ చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జడ్పిహెచ్ఎస్ పచ్చికాపల్లం గణిత ఉపాధ్యాయులు ఎన్ అశోక్‌ను మండల అధ్యక్షులుగా, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రమేష్‌ను ప్రధాన కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తదుపరి మండల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.

మండల కార్యవర్గం: విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీమతి సుజాతను గౌరవాధ్యక్షులుగాను, మహిళా కార్యదర్శిలుగా దేవళంపేట భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు సునీత, పచ్చికాపల్లం జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎం పద్మ శ్రీ, సాంస్కృతిక కార్యదర్శిగా వెదురుకుప్పం గణిత శాస్త్ర ఉపాధ్యాయులు విజయలక్ష్మి, జక్కిదొన క్రీడా కన్వీనర్‌గా జడ్పీహెచ్ఎస్ వ్యాయామ ఉపాధ్యాయులు గోవిందరెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంగరాజు దొరస్వామి మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలను రాబోయే వేసవి సెలవుల్లో పారదర్శంగా జరపాలని ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి శాశ్వత కోడ్‌ను రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీయూఎస్ చిత్తూరు జిల్లా కార్యదర్శి హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 5, 6 తేదీలలో నెల్లూరులో జరుగు ఆపస్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా క్రీడా కన్వీనర్ చెన్నకేశవరెడ్డి, నగరి మండల గౌరవాధ్యక్షులు సిద్ధయ్య, గంగాధర నెల్లూరు నియోజకవర్గ కన్వీనర్ దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి



ప్రజాశక్తి-కార్వేటినగరం: సచివాలయ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. సోమవారం స్థానిక 3వ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయాల్లో విధులు నిర్వహించే సిబ్బంది సమయపాలన తప్పక పాటించాలని ఆదేశించారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందించిన యూనిఫాం తప్పనిసరిగా ధరించాలని సూచించారు. సమస్యలపై వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. సిబ్బందిపై మాకు ఫిర్యాదులు రాకుండా చూసుకోవాల్సిన అవసరం కార్యదర్శికి ఎంతైనా ఉందన్నారు.

గజ వాహనంపై ఆదిదేవుడు



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని స్వయంభుగా వెలసిన శ్రీ కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామికి మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు సోమవారం ఉదయం గజ వాహనంపై ఆదిదేవుడు భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదారులుగా మొగిలి వారి పల్లెకు చెందిన వసంతమ్మ, నంద, గాంధీ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. సోమవారం రాత్రి కామధేనువు వాహనంపై శివపార్వతులు ఊరేగారు. ఉభయదారులుగా నాయి బ్రాహ్మణ సంఘం మొగిలి పరిసర గ్రామస్తులు వ్యవహరించారు. మొదట స్వయంభు మొగిలీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి, వాహనాలపై ఉంచి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపార ధర్మకర్త విజయ్ కుమార్ కార్యనిర్వహణ అధికారి మునిరాజులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అనుసంధానం వేగవంతం



ప్రజాశక్తి-సోమల: మండలంలోని విఆర్‌ఒలు ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియ వేగవంతం చేయాలని తహశీల్దార్ శ్యాం ప్రసాద్ రెడ్డి ఆదేశించారు. సోమవారం తన కార్యాలయంలో విఆర్‌ఒలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేని మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలోల ప్రారంభించాలని, స్పందన అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులకు ధ్రువపత్రాలను అందజేయాలన్నారు. విఆర్‌ఒలు, సర్వేయర్ పాల్గొన్నారు.

తారకరత్నకు ఘన నివాళి



ప్రజాశక్తి-గుడిపల్లి: గుడిపల్లి మండలం పి.బి.వాడ గ్రామపంచాయతీలో తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్‌ఛార్జి రామచంద్ర ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. సినీ రంగంలో ఎనలేని సేవలు అందించిన తారకరత్న లేకపోవడం సినీ రంగానికి తీరని లోటన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు అందించిన ఆయన లేకపోవడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



వెదురుకుప్పం: సినీ నటుడు తారకరత్న మతిపై టీడీపీ జిల్లా మాజీ కార్యదర్శి, వెదురుకుప్పం క్లస్టర్ ఇన్‌ఛార్జి పి.మోహన్ మురళి తారకరత్న చిత్రపటానికి పూలమాలవేసి సోమవారం నివాళులర్పించి సంతాపం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తారకరత్న మత్యువుతో పోరాడుతూ శనివారం మతి చెందడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థించారు. నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, తారకరత్న చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం యువత యువారెడ్డి, ధనంజయ, నరసింహారెడ్డి, వినోద్, కుమార్, నవీన్, హరి, మనోహర్ రెడ్డి, వాసు యుగంధర్, బద్రి మునిచంద్రారెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ నాదముని తదితరులు నివాళులర్పించారు.

జాతీయ స్థాయి క్రీడలకు విద్యార్థి



ప్రజాశక్తి-కార్వేటినగరం: జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడలకు డీఎం పురం ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం నమశ్శివాయ అన్నారు. సోమవారం జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి బాలాజీకి ప్రశంసా పత్రాన్ని అందించి అభినందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ పల్నాడు జిల్లా నరసారావుపేటలో డీఎస్సీ స్టేడియంలో అండర్-14 విభాగానికి నిర్వహించి రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడల్లో పి బాలాజీ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికై మన జిల్లా పేరును నిలబెట్టాడన్నారు. పీఈటీ తిరుమలరాజును అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం అందించడమే లక్ష్యం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: సామాజిక న్యాయం అందించడమే న్యాయ సేవా సంస్థ లక్ష్యమని న్యాయవాది మురుగేషన్‌రెడ్డి పేర్కొన్నారు. పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా పుత్తూరు మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది మురుగేషన్ రెడ్డి మాట్లాడుతూ పేద, ధనిక అన్న వివక్షత లేకుండా ప్రజలందరికీ సమాన న్యాయం జరగాలని ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. న్యాయ సేవాధికారి సంస్థ బడుగు బలహీన వర్గాలకు, ప్రకృతి వైపల్యాలకు గురైన వారికి, స్త్రీలకు, పిల్లలకు, మతిస్థిమితం లేని వారికి, ఆర్థికంగా వెనుకబడిన వారికి, షెడ్యూల్ కులాలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఉమాశంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు వైఎస్ఆర్ బీమా

ప్రజాశక్తి-పుత్తూరు: అంత్యక్రియలకు సాయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ బీమా సొమ్మును తక్షణమే అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని రామకృష్ణాపురం సర్పంచ్ విరిత దేవేంద్రరెడ్డి అన్నారు. సోమవారం పంచాయతీలోని బాలసుబ్రహ్మణ్యం భార్య లక్ష్మమ్మ(43) అనారోగ్యం కారణంగా మృతిచెందడంతో అంత్యక్రియలకు రూ.10 వేలు తక్షణ సాయంగా లక్ష్మమ్మ కుమారుడు హేమంత్‌కుమార్‌కు సర్పంచ్ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలోనే బీమా సొమ్ము పూర్తిగా అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వైస్ ఎంపీపీ మునస్వామిరెడ్డి, వైసీపీ నాయకులు దేవేంద్రరెడ్డి, తనూజ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ కార్యాలయంలో సీపీయూ చోరీ

ప్రజాశక్తి-సత్యవేడు: సత్యవేడు హౌసింగ్ డీఈ కార్యాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. కార్యాలయంలో ఓ కంప్యూటర్ కు చెందిన సీపీయూను చోరీ చేసిన దొంగలు... అదే స్థానంలో అక్కడే బీరువాలోని పాత సీపీయూను ఉంచి వెళ్లారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ రూమ్ లోని మరో కంప్యూటర్ సీపీయూలో నీళ్లు పోశారు. కార్యాలయ సిబ్బంది సోమవారం ఉదయాన్నే గుర్తించి అధికారులకు సమాచారం అందించారు. ఏఈ వెంకటసుబ్బయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేస్తున్నారు.

నాటుసారా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు



ప్రజాశక్తి-చౌడేపల్లె: అక్రమంగా నాటుసారాను తరలిస్తున్న కేసులో ఓ ముద్దాయిని స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ రవికుమార్ కథనం మేరకు వివరాలు...ఈనెల 18వ తేదీ మండలంలోని చర్ల బస్టాప్‌లో దుర్గసముద్రం పంచాయతీ బండమీద పల్లెకి చెందిన జెట్టి వెంకటస్వామి కుమారుడు జెట్టి గంగాధరం అనే వ్యక్తి అక్రమంగా నాటుసారా కలిగియుండగా తనిఖీలు నిర్వహిస్తున్న తమ సిబ్బందిని చూసి పారిపోయాడన్నారు. నిందితుడు వదిలి వెళ్లిన 5 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. సోమవారం నిందితుడు గ్రామంలో ఉన్నట్లు ముందస్తు సమాచారం రావడంతో తమ సిబ్బందితో కలిసి అరెస్టు చేసి రిమాండుకు తరలించామన్నారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

కర్ణాటక మద్యం స్వాధీనం



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలో కర్ణాటక మద్యం విక్రయిస్తున్నట్టు సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ వెంకట నరసింహులు తన సిబ్బందితో కలిసి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో దాడులు నిర్వహించారు. వారిని చూసి ఓ మహిళ, ఓ యువకుడు పరుగులు తీయగా యువకుడు అమర్‌నాథ్‌ను పట్టుకొని అతన్ని విచారించగా అతని ఇంటిలో కర్ణాటక మద్యం ఉన్నట్లు గుర్తించి అక్కడికి వెళ్లి పరిశీలించారు. 30 బాక్సుల కర్ణాటక మద్యం ఉండడంతో వాటిని పరిశీలించగా 2880 డేటా ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. వాటి విలువ రూ.1,01,174 విలువైన కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకొని కర్ణాటక మద్యంలో చట్ట విరుద్ధంగా విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ప్రెస్ మీట్ ద్వారా సిఐ అశోక్ కుమార్ తెలిపారు. స్థానిక ఎస్ఐ వెంకట నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

మేటిమందలో 104 సేవలు



ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఇరికిపెంట పంచాయతీ మేటిమంద గ్రామస్తులకు వైద్య సిబ్బంది సోమవారం 104 సేవలను అందజేశారు. బిపి, షుగర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి మందులు, మాత్రలను పంపిణీ చేశారు. రానున్న ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 104 వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రీ-సర్వేతో సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-పాలసముద్రం: ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేతో రైతులకు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉండవని తహశీల్దార్ బాబు తెలిపారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో తన సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ బాబు మాట్లాడుతూ మండలంలోని ప్రతి రైతుకు న్యాయం జరగాలంటే సమగ్ర రీ సర్వే బాధ్యతగా చేయాలని సూచించారు. ప్రతి గ్రామ సచివాలయంలో భూముల సమస్యలను సకాలంలో పరిష్కరించడానికి తమ వంతు కషి చేయాలని తెలిపారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మధుబాబు, మండల సర్వే కిరణ్ కుమార్, వీఆర్వోలు శ్రీనివాసులు, సాధు, శంకర్, గంగరాజు, రమణయ్య పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM- JUDICIAL FIRST CLASS MAGISTRATE: PUTTUR
OS No : 243 / 2022

BETWEEN:-
D. Dowlath ....Plaintiff
AND
D.Mabusuban ..... Defendant

SUMMONS TO THE DEFENDANT

D.Mabusuban,
S/o D.Nagoor Basha,
residing at Jangalapalli Village,
Marripalli Post, S.R.Puram Mandal,
Chittoor Dist.

Please take summons that, the Pliantiff field the suit for recovery of promissory note debt in the above Hon'ble court against you and the above suit is posted to 09/05/2023 for your appearance. so, please to be attend on 09/05/2023 at 10.30A.M. before the above Hon'ble court either in person or through your advocate, failing which the matter will be decided exparte against you on your absence.

This is the order of the above Hon'ble court.

Sd/-
N. MURUGESHAN REDDY
ADVOCATE, PUTTUR.

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No. 321 of 2022

Canara Bank,Chittoor-II Branch,
Rep by its Senior Manager
Mohammad Vali Basha ....**Plaintiff**
-versus-
Sri Chaitanya Mahila Mandali,
Santhapet,Chittoor rep by its Leaders
& Others ...**Defendents**

SUIT SUMMONS TO DEFENDANTS 3,6,8 TO 10

To
1.G.M.Prathyusha, D/o G.R.Murali Naidu -2nd Leader D.No.28-123,Gantavooru Village, Palamaner,Chittoor District
2.G.M.Vanaja W/o G.R.Murali D.No.28-69,Gantavooru Village, Palamaner,Chittoor District
3.R.Radha, W/o S.Ramakrishna,D.No.12-370/B, Asara Street, Santhapet,Chittoor
4.A.Saraswathamma, W/o A.Srinivasulu, D.No.2-13/1,Santhapet Chittoor
5.D.Komala, W/o P.Deepak Raj, D.No.4-1256/A, Srinagar Colony, Greamspet, Chittoor

Sir, Please take notice that the plaintiff bank has filed the above suit against you and others for recovery of the amount. The said suit is posted to **09.03.2023** for your apperance. If you have got any objection you may appear on **09.03.2023 at 10.30** A.M either in person or through an Advocate and file your objections.If you fail to do so the matter will be decided ex-parte.

Sd/-M.SUBRAMANYAM REDDY
Advocate for Plainitff
Chittoor, Dt.17-02-2023